## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వినతి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కొర్రెముల దళితులు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చౌదరిగూడ సర్వేనంబర్ 869 ప్రభుత్వ భూమిలోని 11-32 ఎకరాల భూమి 9 మంది దళిత కుటుంబాలకు వ్యవసాయం చేసుకోవడానికి కేటాయించారని తెలిపారు. ఈభూమి గత కొంతకాలంగా వివాదంతో కోర్టులో కేసు నడుస్తుండగా కొందరు రైతులు కోర్టు ఆదేశాలను సైతం లెక్క చేయకుండా రియల్ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపి రాత్రికి రాత్రి అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కట్టడాలపై ప్రశ్నిస్తే దళిత రైతులపై దాడులకు పాల్పడుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవడం లేదని వారు వాపోయారు. అధికారుల నిర్లక్ష్య ధోరణితో 869 సర్వేనంబర్‌లో అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా సాగుతున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మేదరి నాగలక్ష్మి, అమృత, దేవమ్మ, జువ్వ రాజు, నర్సమ్మ, కమలమ్మ, జంగయ్య, పెంటమ్మ, సురేశ్, యాదగిరి, ప్రకాష్, వెంకటేశ్, అమృత, సుజాతలు ఉన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## మంత్రి మల్లారెడ్డికి అన్నం తినిపించిన మహిళ

**మేడ్చల్ ఏప్రిల్4,ప్రభాతవార్త :**
మంత్రి మల్లారెడ్డి తన రూటే సపరేటు అంటూ తన మాటలతో డాన్స్‌లతో యువతల్లో, కార్యకర్తల్లో ఉత్సహం నింపుతూ ఉంటారు. మంగళవారం మేడ్చల్ పట్టణంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మల్లారెడ్డి పార్టీ నాయకులను ,కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు..అనంతరం మహిళలతో కలిసి మంత్రి మల్లారెడ్డి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఓ మహిళా మంత్రి మల్లారెడ్డికి తన చేతులతో అన్నం తినిపించారు. దీంతో మంత్రి మల్లారెడ్డి మహిళాల రుణం ఎల్లప్పుడు తీర్చుకోలేనిదని భాగాగ్వేదంతో ఆమెకు నమస్కరించారు.



మంత్రి మల్లారెడ్డి అన్నం తినిపిస్తున్న మహిళ

# తాండూరులో టెన్షన్ 'టెన్షన్'

- కలకలం సృష్టించిన పేపర్ లీకేజీ వ్యవహారం
- అప్రమత్తమైన అధికారులు
- పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఉన్నతాధికారులు

**తాండూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: :**
వికారాబాద్ జిల్లా తాండూరులో పదవ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్త పడ్డారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. మంగళవారం జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, జిల్లా రెవెన్యూ అధికారి, తాండూరు ఆర్డీఓ అశోక్‌కుమార్, డిఎస్పీ శేఖర్‌గౌడ్, తహాశీల్దార్ చిన్నప్పల నాయుడు తదితరులు వేరువేరుగా తాండూరు పట్టణంలోని ప్రభుత్వ నెం.1 పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న గదులను తనిఖీ చేశారు. పరీక్ష నిర్వాహణపై ఆరాతీశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రేణుకాదేవి మీడియాతో మాట్లాడుతూ.. పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు విద్యాశాఖతో పాటు రెవెన్యూ, పోలీసు శాఖ సంయుక్తంగా ఎలాంటి తప్పులు జరగకుండా నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరీక్ష కేంద్రంలో సస్పెండ్‌కు గురైన అధికారులు, ఇన్విజిలేటర్ల స్థానంలో కొత్త వారిని నియమించడం జరిగిందని తెలిపారు. అంతకుముందు పాఠశాలను సందర్శించిన డిఎస్పీ శేఖర్‌గౌడ్ బందోబస్తును పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ముమ్మరంగా విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుడు బందెప్ప ఫోన్ నుండి ప్రశ్నాపత్రం ఎవరెవరికి వెళ్లింది అనే విషయంపై కూపీ లాగుతున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలను విచారణ అనంతరం వెల్లడిస్తామని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



పాఠశాలను సందర్శించిన డీఈఓ రేణుకాదేవి.

## కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ ఐపిఎస్ అధికారుల బృందం

**కొత్తూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**
నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఐపీఎస్ అధికారుల బృందం క్షేత్రస్థాయి శిక్షణలో భాగంగా పరిశీలన కొసం మూడు బృందాలుగా ఏర్పడి కొత్తూర్, కొందుర్గు, షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్లను సందర్శించారు. మంగళవారం కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఇందులో భాగంగా కొత్తూర్ పోలీస్‌స్టేషన్ సందర్శనకు వచ్చిన బృందానికి కొత్తూర్ ఇన్స్పెక్టర్ బాలరాజు ఐపీఎస్ శిక్షణ బృందానికి నేరాల నివారణ, నేరాల గుర్తింపు, పరిశోధన తీరుపై అవలంభిస్తున్న విధానాలను వారికి వివరించారు. గ్రామీణ పోలీస్ వ్యవస్థకు సంబంధించి పోలీస్‌స్టేషన్‌లో రికార్డు నిర్వహణ, ఇటీవల జరిగిన పలు నేరాలకు సంబంధించి సంఘటన స్థలాలను సందర్శించారు. రహదారి భద్రతకు సంబంధించిన విషయాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. ఈబృందం వెంట ఎస్సైలు శంకర్,సయ్యాద్ ఉన్నారు.



ట్రైనీ ఐపీఎస్ అధికారుల బృందం

## పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
పదవ తరగతి పరీక్షలు రెండవ రోజు జరుగుతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వికారాబాద్ పట్టణ కేంద్రంలోని న్యూ నాగార్జున ఉన్నత పాఠశాల,ఆలంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కొత్తగడిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు.పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించే వారు, పరీక్ష కేంద్రాలను సందర్శించే అధికారులైనప్పటికి మొబైల్‌లను అనుమతించకూడదని పోలీసు అధికారులను ,చీఫ్ సూపరింటెండెంట్‌లను కలెక్టర్ ఆదేశించారు.పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్న గదులను కలెక్టర్ కలియ తిరిగి పర్యవేక్షించారు.

## చేవెళ్ళ మండలంలోని ప్రజలు జీఓ 58,59 కింద భూ క్రమబద్ధీకరణకు 30లోపు దరఖాస్తులు చేసుకోండి

**-చేవెళ్ల మండల డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్**

**చేవెళ్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
చేవెళ్ల మండలంలోని ప్రజలు జీఓ నంబర్ 58,59 కింది భూ క్రమబద్ధీకరణకు ఏప్రిల్ 30లోపు దరఖాస్తులు చేసుకోవాలనిచేవెళ్ల మండల డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్ సూంచారు. ప్రభుత్వం 58,59 కింద నూతనంగా దరఖాస్తులు చేసుకునేందుకు మరో అవకాశంను కల్పించిందన్నారు. జీఓ నంబర్ 58,59 కింద 2020 జూన్ 02 చివర తెదిని మరో సారి ప్రభుత్వం పోడిగించిందన్నారు. అక్రమిత ప్రభుత్వ భూముల క్రమబద్ధీకణకు 2014 జూన్ 02 ఉండగా దానిని 2020 జూన్ 02కు పోడిగిస్తూ ప్రభుత్వం గత నెల 17వ తేదిన ఉత్తర్వుల సంఖ్య 29ను జారీ చేసి, నూతనంగా భూ క్రమబద్ధీకణకు దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు మరో మారు అవకాశం కల్పించిందని తెలిపారు. దరఖాస్తుదారులు ఏప్రిల్ 30వ తేదిలోపు మీ సేవా సెంటర్‌లో అన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. చేవెళ్ల మండలంలోని ప్రజలు ప్రభుత్వభూములల్లో ఎవరైన ఇండ్లను కట్టుకున్న వారు అభ్యంతరం లేకుండా ఉన్న భూములనుక్రమబద్ధీకణకు దరఖాస్తులు చేసుకోవాలని చేవెళ్ల మండల డిప్యూటీ తహసీల్దర్ రాజశేఖర్ సూచించారు.

## డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్షా సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్షా సమావేశంను డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ నిర్వహించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లాలోని డిప్యూటీ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, పట్టణకేంద్రాల, బస్తీదావాఖానాల వైద్యులతో జిల్లా స్థాయిలో సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. జిల్లాలో అందుతున్న ఆరోగ్యసేవలు, ఆరోగ్య పరీక్షలు, మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్యపర సమస్యలపై వైద్యం అందించటానికి తగు చర్యలు పలు అంశాలపై ఆయన సమీక్షించారు. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్, థైరాయిడ్ పరీక్షలు, సూక్ష్మపోషకాల లోపాలను గుర్తించటం అయోడిన్ సమస్య, ఫోలిక్‌యాసిడ్, ఐరన్‌లోపంతో పాటు విటమిన్ బి12, విటమిన్‌డి పరీక్షలు చేసి చికిత్సలు అందజేయటం, మందులు పంపిణీ చేయటం పలు విషయాలపై ఆయన సమీక్షించారు.



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జరిగిన వైద్యాధికారుల సమీక్ష సమావేశం

# 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-అధికారులను ఆదేశించిన మంత్రి సబితారెడ్డి**

### రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ....

**చేవెళ్ల, ఏపిల్ 4, ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా అధికారులను అదేశించారు.మంగళశారం నగరంలోని కార్యాలయం నుండి పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, ఆకాటి కరుణల,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్‌తో కలిసి విడియో కాన్ఫరేన్స్‌లో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పదవ తరగగి పరీక్షలను సంబందిత అధికారులు సమన్వయంతో కలసి పకడ్బందీగా నిర్వహిచాలని, ఏలాంటి అవకతవకలకు తావవ్వకుండా చూడాలన్నారు. గత రెండు రోజుల్లో జరిగిన పరీక్షలను దృష్టిలో ఉంచుకుని మిగితా 4 పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షను కచ్చితంగా అమలు చేయాలని, పరీక్షలు సజావుగా జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని, తహాసీల్దార్‌లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తనిఖీలు చేయాలన్నారు. పరీక్ష సేంటర్‌లల్లో మొబైల్ ఫోన్‌లను అనుమతించకుడదని, ఎలాంటి అలసత్వం లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారురర. వీడియో కాన్ఫరేన్స్‌లో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు తదితరులు పాల్గోన్నారు.

### మేడ్చల్ జిల్లా కల్టరేట్‌లో ....

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** జిల్లాలో పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగ జరుగుతున్నట్లు, పకడ్బంధీగ ఏర్పాట్లు చేశామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నగరం నుంచి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పదవతరగతి పరీక్షల నిర్వాహణపై జిల్లాల కలెక్టర్లు, డిఇఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న పదవతరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకేజీ సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సబితాఇంద్రారెడ్డి సూచించారు. ఈ సందర్భంగ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సలహాలు, సూచనలను అమలు చేస్తున్నామని, రెండు రోజుల నుంచి జరుగుతున్న పదవతరగతి పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగ జరుగుతున్నట్లు వివరించారు. జిల్లాలో పరీక్షలకు హాజరగు విద్యార్థులు 44,013కు 220పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి ఫ్లయింగ్ బృందాలు, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు తాను, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు నిత్యం అట్టి కేంద్రాలను పర్యవేక్షిస్తూ ఎటువంటి చిన్న పొరపాట్లు అంటూ జరగకుండ చూస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఛీఫ్ సూపరింటెంట్లు, ఏఎస్ఎంలతో సహా ఎవరిని కూడ మొబైల్ ఫోన్‌ను అనుమతించటం లేదని, ప్రతి కేంద్రం వద్ద మహిళా,పురుష కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసి క్షుణ్ణంగ పరిశీలించిన తరువాత పరీక్షా కేంద్రాలకు పంపుతున్నట్లు వివరించారు. జిల్లాలో ఉన్న 220 పరీక్షా కేంద్రాలకు ఒక మండలానికి ప్రత్యేకంగా జిల్లా స్థాయి అధికారిని నియమించామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సిబ్బంది విధులు నిర్వహించాలని పరీక్ష విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవరించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ మంత్రికి వివరించారు. జిల్లాలో పదవతరగతి పరీక్షలకు హాజరుగు విద్యార్థులకు, వారి తల్లిదండ్రుల సలహాలు, సందేహాల నివృత్తికి టోల్‌ఫ్రీనెంబరు 040-35659758ఫోన్ నెంబర్‌ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి,పాల్గొన్నారు.



పాల్గోన్న రంగారెడ్డి జిల్లా ఆధికారులు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న డిఇఓ విజయకుమారి, తదితరులు

## వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి : మంత్రి

**మేడ్చల్, ఏప్రిల్ 4. ప్రభాతవార్త ః**
కార్యకర్తలంతా కలిసి కట్టుగా ఉండి వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పట్టణంలోని శ్రీ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారధ్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంతో పాటు దేశంలో కూడ తిరుగులేని శక్తిగా అవతరించిందని అన్నారు. దేశంలో బిజెపి, కాంగ్రెస్‌కు ప్రత్యాన్మాయం కేవలం బిఆర్ఎస్ మాత్రమేనని, దేశ ప్రజలు కూడ సీఎం కేసీఆర్ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కూడ మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని తెలిపారు. ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపై ఉండి ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణీదేవి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బిఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజశేఖర్‌రెడ్డి, రైతు బందు జిల్లా అధ్యక్షుడు నందారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, మాజీ జడ్పిటిసి శైలజ, బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

## దేవరయాంజాల్‌లో ఘనంగా శ్రీసీతారామచంద్రస్వామి జాతర



దేవరయాంజాల్‌లో శ్రీసీతారామచంద్రస్వామి జాతర సందర్భంగ పూజలో పాల్గొన్న ఆలయ చైర్మన్ పి.సుధాకర్‌రెడ్డి, పలువురు ధర్మకర్తలు, భక్తులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి జాతర మంగళవారం రాత్రి ఘనంగ జరిగింది. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో శ్రీసీతారామచంద్రస్వామి జాతర సందర్భంగ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీసీతారాములను దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగ జాతరను పురస్కరించుకుని ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ,ధర్మాదాయ శాఖ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు గత వారం రోజుల నుంచి జరుగుతున్నాయి. మంగళవారం జాతర సందర్భంగ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగ ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. అర్ధరాత్రి దాటాక రథోత్సవ కార్యక్రమం జరుగనున్నందున భారీ సంఖ్యలో భక్తజనం చేరుకున్నారు. దీనిలో ఆలయ చైర్మన్ పన్నాల సుధాకర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు దూసరి మహేశ్ గౌడ్, ఆకుల సత్యప్రభుముదిరాజ్, మోటె కృష్ణ, బక్కోళ్ల రాణి, కోనేరు సరిత, పూజారి సీతారామాచార్యులు, పలువురు వేదపండితులు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



జాతర సందర్భంగ ఆలయం విద్యుత్ దీపాలతో అలంకరించిన దృశ్యం

## ఇసుక లోడ్ ధర తగ్గింపు : కలెక్టర్ నారాయణ రెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పనుల ఉపయోగ నిమిత్తం ఇసుక లోడ్ ధర రూ.1800ల రూ.600లకు తగ్గించడం జరిగిందని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....అవసరమైన వారు ఇసుక అనుమతుల కొరకు సంబంధిత మండల తహసీల్దార్‌ను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే మ్యానువల్‌గా అనుమతులు జారీ చేయడం జరుగుతుందన్నారు.15 రోజుల తర్వాత స్టాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి పరిచి ఆన్‌లైన్ ద్వారా అనుమతులు ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఇసుక తరలించే ప్రతి వాహనానికి జిపిఎస్ అమర్చి ఇసుక అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించడం జరుగుతుందని ఒకవేళ ఇసుక అక్రమంగా తరలించినట్లయితే మొదటి సారిగా అపరాధ రుసుం క్రింద రూ.25వేలు వేయడం జరుగుతుందన్నారు.రెండవ సారి కూడా ఇసుక అక్రమ రవాణా జరిగినట్లయితే అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.పైన తెలిపిన ధర జిల్లాకు మాత్రమే వర్తిస్తుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ,ఏడి మైన్‌నస సాంబశివరావు,ఇరిగేషన్ ఇఇ సుందర్,మిషన్ భగీరథ ఇఇ బాబు, శ్రీనివాస్,డిపిఓ తరుణ్ కుమార్,జిల్లా భూగర్భ జలశాఖ అధికారి దీపారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ పోచమ్మ బోనాలు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపురంలో మంగళవారం కొండ పోచమ్మ బోజాల జాతర ఉత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే దేవాలయంలో భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి బోనాలను, నైవేద్యాలను సమర్పించారు. గ్రామం నుంచి దేవాలయం వరకు బోనాలను ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బోనాలతో మహిళలు

# బిజెపికి బిఆర్ఎస్‌తో భయం పట్టుకుంది

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**మనూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీకి భయం పట్టుకుందని నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం జుజాల్పూర్‌ల హెచ్‌ఆర్ ప్యాలస్ ఫంక్షన్‌హాల్‌లో పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు, నాయకులే పట్టుకొమ్మలన్నారు. బిఆర్ఎస్ కేంద్ర పార్టీలో అవతరించడం, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తుందన్న భయంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై, నాయకులపై అకారణంగా ఈడీ, సిబిఐలతో దాడుచేయిస్తోందని విచారం వ్యక్తం చేశారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బిజెపి గ్రామాల్లో క్యాడర్ లేదని, బిజెపి అసత్య ప్రచారాలను బిఆర్ఎస్ నాయకులు తిప్పికొట్టాలన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి డైరెక్టర్ మారుతి, ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు నాగేందర్, జనార్ధన్‌రెడ్డి, పుష్పబాయ్, నాగప్ప పాటిల్, శివాజీరావు పాటిల్, అనిత సుధాకర్, కవిత, అంబిక నర్సింలు, రాములు, రాజశేఖర్‌రెడ్డి అంబారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## కీసరలో ఘనంగా శ్రీ కరుమారియమ్మ బోనాలు



కీసరలో కరుమారియమ్మ బోనాలు తీసుకెలుతున్న తమిళ భక్తులు



శ్రీ కరుమారియమ్మ ఆలయం వద్ద వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి

**కీసర, ఏప్రిల్4, ప్రభాతవార్త:** తమిళుల అరాధ్య దైవమైన శ్రీ కరుమారియమ్మ బోనాలు కీసర నుండి బయలుదేరి కీసరగుట్టకు వెళ్లే దారిలో ఉండే ఆలయానికి భక్తులు వెళ్లి మంగళవారం సమర్పించుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కీసరలో నివాసం ఉంటున్న తమిళ కుటుంబీకులు కీసరగుట్ట ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కనే శ్రీ కరుమారియమ్మ ఆలయాన్ని నిర్మాంచారు. కీసరలోని శివాజీనగర్ కాలనీలో నివాసం ఉండే తమిళులు బోనాలతో కాలినడకతో నడుచుకుంటూ వెళ్లి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. కీసర వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయకపు మాధురి, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డాక్టరేట్ సాధించిన గూడూరు స్వప్న



డాక్టరేట్‌ను అందుకుంటున్న స్వప్న

**కడ్తాల్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన గూడూరు స్వప్నకు అప్లైడ్ స్టాటిస్టిక్స్ విభాగంలో డాక్టరేట్ లభించింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ రవిందర్ గుప్త చేతుల మీదుగా స్వప్నకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఫైనాన్షియల్ టైమ్ సిరిస్ డేటా ప్రిడిక్షన్ పేరుతో గణాంకాలు, ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్‌లను ఉపయోగించడం, అంచన వేయడం లాంటి స్టాటిస్టిక్స్ అంశాలపై ప్రొఫెసర్ హరగోపాల్, డాక్టర్ సంపత్‌ల పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేశారు. దీనికి సంబంధించి తెలంగాణ విశ్వ విద్యాలయంలో థిసెస్‌ను సమర్పించగా న్యూరల్ నెట్‌వర్క్ అండ్ ఫోర్‌కాస్టింగ్ మెథడ్‌ను ఉపయోగించి, ఫైనాన్షియల్ టైమ్ సిరిస్ డాటాను అంచనా వేయడం అంశానికి (గ్రంథం)కి స్వప్న డాక్టరేట్ అందుకున్నారు. జిల్లా ఎంపిటిసిల సంఘం గౌరవ అధ్యక్షుడుగా గూడూరు శ్రీనివాస్‌రెడ్డి సతీమణి స్వప్న, ప్రస్తుతం హైదరాబాద్‌లో విఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తోంది.

## బస్సు సౌకర్యం కల్పించండి



బస్సు సౌకర్యం కల్పించాలని ఉప్పల్ డిపో మేనేజర్‌కి వినతిపత్రం అందిస్తున్న రాంపల్లిదాయర సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్

**కీసర, ఏప్రిల్4, ప్రభాతవార్త:** రాంపల్లిదాయరలోని జన్నారం కాలనీ నుండి సికింద్రాబాద్‌లో ఉద్యోగాలు చేసే కార్మికుల కొరకు బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్ మంగళవారం ఉప్పల్ టిఎస్‌ఆర్‌టిసి మేనేజర్ మురళీధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉదయం 5 గంటలకు, సాయంత్రం 4 గంటలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన మేనేజర్ సానుకూలంగా స్పందించి వెంటనే బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు.

## నేడు మండలంలోని పలు గ్రామాలకు కరెంటు అంతరాయం

**మొయినాబాద్, ఏప్రీల్ 04, ప్రభాతవార్త :** నేడు మండలంలోని పలు గ్రామాలకు కరెంట్ అంతరాయం కలుగనున్నట్లు మండల ఏఈ బానోతు ఆము ఓ ప్రకటనలో తెలిపారు, సోమవారం ఆయన వార్త పత్రికతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండలంలోని అమ్డాపూర్ 33/11 కె.వి సబ్‌స్టేషన్‌తో సంబందమున్న గ్రామాలకు కరెంట్ అంతరాయం కలగనున్నట్లు తెలిపా రు, అమ్డాపూర్, వెంకటాపూర్, మూర్తుజగూడ, బాకారం, నజీబ్‌నగర్, కాశీంబౌలి, గ్రామాల కరెంట్ అంతరాయం కలుగనున్నట్లు తెలిపారు, ఆయా గ్రామాలకు కరెంట్ లైన్ సబ్‌స్టేషన్ మేంటేనేన్స్ కోరకు సర్వీసింగ్ వర్క్ చేయడం జరుగుతుందని, గత వర్షకాలం నుండి ఇప్పటివరకు వస్తు న్నటువంటి వివిధ రకాలైన కరెంట్ సమస్యలకు చెక్ పెట్టేందుకు బుధ వారం మేంటేనేన్స్ పనులు జరగనున్నట్లు తెలిపారు, ముందస్తుగా ఆయా గ్రామాల ప్రజలు దృష్టిలో ఉంచుకోని బుధవారం ఉదయం 10: 30 గంట ల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆ గ్రామాలకు కరెంట్ ఉండదని ఆ గ్రామాల ప్రజలు సహకరించాల్సిందిగా ఆయన కోరారు, అకాల వర్షాలకు ప్రజలకు ఎలాంటి కరెంట్ సమస్యలు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, ఈ విషయం పట్ల విద్యూత్ వారికి సహకరించాలని కోరారు, కరెంట్ లేదని ఆయా గ్రామాల ప్రజలు ఫోన్‌లు చేయకుండా సహనం వహించి, ఏవైనా పనులు ఉంటే ముందస్తుగా పూర్తి చేసుకోవాలని, లేదా సాయంత్రానికి మార్చుకోవాలని ఆయన కోరారు.

## రూ.10లక్షల 50వేలకు తైబజారును దక్కించుకున్న జగన్‌గౌడ్

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపల్‌లో 5వ సారి తైబజార్ దక్కించుకున్న జొన్నాడ జగన్‌గౌడ్ మంగళవారం శంకర్‌పల్లి మున్సిపల్‌లో నిర్వహించిన తైబజారు వేలం పాటలో అత్యధికంగా రూ. 10లక్షల50వేలు పాడి 5వ సారి శంకర్‌పల్లి మార్కెట్, ట్రాన్స్ పోర్ట్ తైబజారును దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కు మార్, మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంక ట్‌రాంరెడ్డి, కౌన్సిలర్లు చంద్రమౌళి, పార్శి రాధబాల కృష్ణ, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.



తైబజార్ వేలం నిర్వహిస్తున్న దృశ్యం



అభినందన సభకు తరలివెళుతున్న అంబేద్కరిస్టులు

## అభినందన సభకు తరలిన అంబేద్కర్‌వాదులు

**జహీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన కృతజ్ఞత సభకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి అంబేద్కరిస్టులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. హైద్రాబాద్‌లో 125 అడుగుల అంబేద్కరన విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు నూతనంగా నిర్మించిన సచివాలయానికి అంబేద్కర్ పేరును నామకరణం చేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతగా ప్రబుద్ద బారత్ ఇంటర్నేషనల్, సమతా సైనిక్ దళ్, ఎస్సీ, ఎస్టీ ఆఫీసర్స్ ఫోరంల ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతీలో కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు సభ సన్నాహక కమిటి అధ్యక్షులు, బి శ్యామ్, జికాట్ సంస్థ ఫౌండర్ డైరెక్టర్ ఢిల్లీ వసంత్‌లు పేర్కొన్నారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలించిన ప్రముఖులు

### -6న రాష్ట్ర మంత్రి హరీష్‌రావు రాక

**జహీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు హాజరుకానున్న ఇఫ్తార్ విందు ఏర్పాట్లను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మైనార్టీ కార్పోరేషన్ సభ్యులు మహ్మద్ తన్వీర్ పరిశీలించారు. పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో మహ్మద్ తన్వీర్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నారు. ఇఫ్తార్ విందుకు మంత్రి హరీష్‌రావు పాల్గొననున్నందున కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు చర్యలు తీసుకున్నారు.

## కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్‌పై అవగాహన

**పటాన్‌చెరు. ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని తాత్కాలిక మున్సిపాలిటీ భవనంలో మంగళవారం చైర్‌పర్సన్ కొలన్ రోజాబాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాధిక సీపీఆర్ కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌కుమార్, వైస్‌చైర్మన్ అనిల్ కుమార్‌రెడ్డి, మేనేజర్ నిర్మలరెడ్డి, ఎస్ఐ చంద్రయ్య, కౌన్సిలర్లు, పోలీస్, వైద్య సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, వార్డు ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నాటక నిర్వాహణకు జడ్పీటిసి ఆర్థిక సహాయం

**న్యాల్‌కల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం రాత్రి 9 గంటల నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించే శ్రీరేణుక ఎల్లమ్మ జీవితచరిత్రపై నాటకం నిర్వహిస్తున్నబాధ్యులకు జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్నభాస్కర్ మంగళవారం రూ. 15 వేల ఆర్థిక సహాయం అంద చేశారు. ఈ సందర్బంగా స్వప్న భాస్కర్ మాట్లాడుతూ గ్రామంలో రాకెట్ యుగంలోనే నాటకాన్ని ప్రదర్శించడం ఆనందంగా ఉందని, కళాకారులు కొన్ని మాసాలూ నాటక ప్రదర్శన కోసం శిక్షణ తీసుకున్నారన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీసులు ప్రజలపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పడకంటి శ్రీనివాస్, నాటక నిర్వాహకులు గొల్ల నర్సింలు, పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

**శివ్వంపేట, ఏప్రిల్4 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాలకు మంగళవారం వెళ్లిన వ్యవసాయ శాఖ అధికారి ఎన్.లావణ్య వరి పంట పొలాలతో పాటు ఇతర పంటలను తన సిబ్బంది, రైతులతో కలిసి సందర్శించి చేతొకొచ్చిన పంటలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అన్ని గ్రామాల రైతులకు తనతో పాటు తమ సిబ్బంది అందుబాటులో ఉండి పూర్తి సేవలతో పాటు పంట పొలాలకు సంబంధించి పలు సూచనలు అందజేస్తామని లావణ్య అన్నారు. చేతికొచ్చిన వరి పంటను రైతులు జాగ్రత్తగా చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఆమె ఆకాంక్షించారు. త్వరలో ప్రభుత్వం వివిధ గ్రామాలో ఏర్పాటు చేయనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాట ధర లభిస్తేందే విషయాన్ని రైతులు గమనించాలన్నారు. కాండం తొలుచు పురుగు నివారణకు కాట్రాప్ హైడ్రోరైడ్ ఎకరాలకు 500 గ్రాములు, అగ్గితెగులు, మెడ విరుపు నివారణకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు ఎకరాకు వాడుకోవాలని లావణ్య తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు సుభాష్, మజీద్, రవివర్మ, రైతులు ఉన్నారు.



న్యాల్‌కల్‌లో బోనాలను ఊరేగిస్తున్న దృశ్యం

## న్యాల్‌కల్‌లో నాటక ప్రదర్శన సందడి

### -భోనాల ఊరేగింపు, ప్రత్యేక పూజలు

**న్యాల్‌కల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రెండు దశాబ్దాల తర్వాత నాటక ప్రదర్శన కార్యక్రమాలను పురష్కరించుకుని మంగళవారం సందడి నెలకొంది. గ్రామం నుంచి వలస వెళ్లిన వారు, గ్రామ ఆడపడుచులు అత్తారింటి నుంచి పుట్టింటికి తమ పిల్లాపాపలతో చేరుకోవడంతో గ్రామంలో పండవ వాతావరణం నెలకొంది. మంగళవారం రాత్రి 9 గంటల నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకాన్ని 4 రోజుల పాటు ప్రదర్శించనున్న విషయం పాఠకులకు విధితమే. నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామంలోని బస్టాండు సమీపంలో ప్రత్యేకంగా స్టేజ్‌ని ఏర్పాటు చేసి స్వాగతతోరణాలతో అలంకరించారు. మంగళవారం మధ్యాహ్నం గ్రామంలో నిర్వహించిన భోనాల ఊరేగింపు ఆకట్టుకుంది. గ్రామంలోని అమ్మవారి ఆలయాల్లో, తమ తమ ఇండ్లలో గ్రామస్థులు రేణుక ఎల్లమ్మకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు చేరుకున్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ నెల 10వ తారీఖు వరకు రోజు విడిచి రోజు రాత్రి 9 గంటలకు నాటక ప్రదర్శన ఉంటుందని నాటక నిర్వాహకులు పేర్కొన్నారు.

## వికలాంగులకు బస్ పాస్‌లు అందజేత

**కొల్చారం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం మెదక్ ఆర్టీసీ డీఎం ఎం.రవిచందర్ సౌజన్యంతో వికలాంగులకు బస్ పాస్‌లు జారీ చేసే శిబిరం ఏర్పాటు చేసి బస్ పాస్‌లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ క్లర్క్ జూలకంటి సంగమేశ్వర్ మాట్లాడుతూ 15 మంది వికలాంగులకు బస్ పాస్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. నేడు(బుధవారం) శిబిరం కొనసాగుతుందని తెలిపారు. అంసానిపల్లి, వరిగుంతం, పోతంశెట్టిపల్లి, అప్పాజిపల్లి, కొల్చారం గ్రామాల్లోని వికలాంగులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోని బస్ పాస్‌లు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబుసింగ్, తదితరులు ఉన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ పోషకాహారం : సీడీపీఓ

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** చిరుధాన్యాలు ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ పోషకాలు లభిస్తాయని సిడిపివో రమాదేవి సూచించారు. జిల్లా కేంద్రంలోన ఇందిరానగర్ సెక్టార్ ఆధ్వర్యంలో కాళ్లకుంట కాలనీలో మంగళవారం నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో అమె పాల్గొని మాట్లాడారు. 5 ఏళ్ల పిల్లలకు లోప పోషణ నివారించాలంటే అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. గర్బిణీలు, బాలింతలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని ఇంటికి తీసుకెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్దిదారులు మాత్రమే తీసుకోవాలన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ భాగ్యలక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే శిశు మరణాల సంఖ్య తగ్గిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారి శ్రీనివాస్, సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు వినోద, శారద, హేమలత, సరస్వతి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

**మేడ్చల్ ఏప్రిల్4, ప్రభాతవార్త :** పేరెన్ని కగన్న కె-12 పాఠశాలల చైన్‌లో భాగమైన ర్యాన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ హైదరాబాద్ నగరంలోని కొండాపూర్‌లో కొత్త పాఠశాలను ప్రారంభించింది. దీంతో కలిపి ఈ గ్రూపులో 20 రాష్ట్రాలో మొత్తం 150కి పైగా పాఠశాలల్లో 2లక్షల 50 వేల మందికిపైగా విద్యార్థులు, 16 వేల మందికి పైగా అధ్యాపకులు ఉన్నారు. ఈ ప్రాంతంలో తన ఉనికిని బలోపేతం చేసుకోవాలని పాఠశాల వ్యూహానికి అనుగుణంగా ఇక్కడ పాఠశాలను ప్రారంభించారు. ర్యాన్ ఇంటర్నేషనల్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గ్రేస్ పింటో, కల్వరి టెంపుల్ మినిస్టర్ ఆఫ్ రెలిజియన్ డాక్టర్ సతీష్ కుమార్, ర్యాన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌నస సీఈఓ ర్యాన్ పింటో సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సౌకర్యాలను అందుబాటులోకి తేవడమే ఈ పాఠశాల లక్ష్యమని పలువురు పేర్కొన్నారు.

# రాజకీయంగా ఎదగడమే గౌడ్ కులస్తుల లక్ష్యంకావాలి

## మెదక్ మున్సిపాల్ వైస్ చైర్మెన్ మల్లికార్జున్

**కొడిపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** గౌడ వృత్తిని కాపాడుకుంటూనే రాజకీయంగా ఎదగడమే లక్ష్యంగా ఉండాలని గౌడన్నలకు మెదక్ మున్సిపాల్ వైస్ చైర్మన్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గౌడ్‌సంఘం నూతనంగా నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద తెలంగాణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రం కృష్ణాగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశాన్నికి తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు దుర్గప్పగారి ఆశోక్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, సంఘం ముఖ్య నాయకులు క్రిష్ణాగౌడ్, శేఖర్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా గౌడ కుల సమస్యల పట్ల ఐక్యతతోనే పోరాటం చేయాలన్నారు. నాటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగులుల సామ్రాజ్యాని ఓడించి, నేటి గోల్కొండ కోట ఏలిన చక్రవర్తి ఆశయా సాధనకు ప్రతి ఒక్క గౌడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆశోక్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కుటుంబీకులు పిల్లలకు మంచి చదువులు చెప్పించాలన్నారు. పిల్లల చదువుకు హైదరాబాద్‌లోవున్న గౌడ సంక్షేమ వసతి గృహాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన కార్యవర్గ ఎన్నికలకు విచ్చేసిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కొడిపల్లి గౌడ సంఘం తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రం కృష్ణాగౌడు శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ గౌడ సంఘం కొడిపల్లిశాఖ కార్యవర్గం, యూత్ కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొడిపల్లి మండల తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులుగా బి. సంతోష్‌గౌడు, ఉపాధ్యక్షులుగా ఎస్ లింగం గౌడు, పి. సత్యాగౌడు, ప్రధాన కార్యదర్శులుగా చంద్రం సుభాష్ గౌడు, జి.వేంకటెశ్‌గౌడ్ కార్యదర్శులుగా వి.అశోక్‌గౌడ్, కె.రాయగిరిగౌడ్, కె. ప్రభాకర్ గౌడ్, పి.నర్సాగౌడు, కోశాధికారిగా సార కిషోర్‌గౌడ్, ప్రచార కార్యదర్శులుగా ఎం.సత్యాగౌడ్, బి.అశోక్ గౌడు, గౌరవ సలహాదార్లుగా ఎం.పుండరీకంగౌడ్, పి. మనోహర్‌గౌడ్, ఎ.సత్యాగౌడ్, అధికార ప్రతినిధిలుగా ఒ.లక్ష్మీనారాయణగౌడ్, జి.శేఖర్‌గౌడ్ కార్య వర్గ సభ్యులుగా వై.పోచాగౌడు, ఎన్.భూమాగౌడ్, కె.ఆశోక్‌గౌడ్, ఎం.శంకర్‌గౌడ్, రాజాగౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే తెలంగాణ గౌడ సంఘం కొడిపల్లి శాఖ యూత్ కార్యవర్గం అధ్యక్షులుగా ఎస్.కిరణ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా బక్క మధుగౌడ్, బి.దశరథ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.నాగరాజుగౌడ్, కార్యదర్శులుగా ఎన్.లింగం గౌడ్, కె.సుమన్‌గౌడ్, కోశాధికారిగా కె. మహేష్ గౌడ్, ప్రచార కార్యదర్శులుగా ఎం.శ్రీకాంత్‌గౌడు, కె.గోపిగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రేణుకఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానంలో నాయకులను భోజనతాంబులాలను స్వీకరించారు. కార్యక్రమంలో కొడిపల్లి గౌడ్ సంఘ పెద్దలు యాదాగౌడు, పెంటాగౌడ, శంకర్ గౌడు, చంద్రం పోతాగౌడు, చంద్రం వెంకటేశ్ గౌడు, అయా గ్రామాల నుండి విచ్చేసిన గౌడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న సంఘ నాయకులు

## కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం : హబీబుద్దీన్

**యాచారం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలతో దేశం మొత్తం లూటీ అవుతుందని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఎండి హబీబుద్దీన్ ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకరులతో ప్రధాని మోదీ విధిస్తున్న పన్నులతో దేశ వ్యాప్తంగా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు విలవిలలాడుతున్నారని, ఇప్పటికే పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్యులు జీవించలేని పరిస్థితి నెలకొందన్నారు. దేశ సంపదను మోదీ ప్రభుత్వం కార్పోరేట్లకు అప్పగిస్తుందని విమర్శించారు. మోదీ అనుసరిస్తున్న విధానాలను దేశ ప్రజలంతా గమనిస్తున్నారని, సరైన సమయంలో మోదీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో కూలి మృతి

**శామీర్‌పేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**

కొల్తూర్ గ్రామ సమీపంలోని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కూలి మృతిచెందారు. నడుచుకుంటూ వెళ్తున్న కూలీని వెనక నుంచి క్రేన్ ఢీకొనటంతో అక్కడికక్కడే ఆ కూలీ మృతిచెందారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంకు చెందిన హేమ్‌లాల్ హేమ్‌రామ్ (30) కూలీ పని కోసం కొల్తూర్ గ్రామానికి వచ్చి అతని స్నేహితుడు ఎండి రాఖుల్ హుస్సేన్ వద్ద ఉంటునట్లు పోలీసులు తెలిపారు. అయితే మంగళవారం ఉదయం 9గంటల సమయంలో బిఇ కంపెనీ వైపున నుంచి కొల్తూర్ గ్రామానికి కూలీ హేమ్‌లాల్ హేమ్‌రామ్ నడుచుకుంటూ వస్తున్నట్లు తెలిపారు. అయితే కొల్తూర్ గ్రామ సమీపంలో ఉన్న శ్రీపెద్దమ్మ ఆలయం వద్దకు చేరుకోగానే రోడ్డున కూలీ హేమ్‌లాల్ హేమ్‌రామ్ నడుచుకుంటూ వెళ్తుండగ వెనక నుంచి క్రేన్ వెహికిల్ (వాహనం) డ్రైవర్ అజాగ్రత్తగ, అతివేగంగ నడుపుతూ నడుచుకుంటూ వెళ్తున్న ఆ కూలీని వెనక నుంచి క్రేన్ ఢీకొనటంతో ఆ కూలీ అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ కూలీ కడుపుపై నుంచి క్రేన్ వెళ్లటంతో కూలీ అక్కడికక్కడే మృతిచెందినట్లు అతని స్నేహితుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. క్రేన్ డ్రైవర్‌పై పోలీసులు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. శామీర్‌పేట పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ మార్చూరికి తరలించారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మరో వ్యక్తి ......

**శామీర్‌పేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** కొల్తూర్-తుర్కపల్లి గ్రామాల మధ్య గల రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి (కూలీ) మృతిచెందారు. ఆ వ్యక్తికి తీవ్రగాయాలు కావటంతో గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం నగరంలోని ఉస్మానియా యూనివర్సిటీ మునికేశ్వర్‌నగర్‌కు చెందిన ఒర్సు సాయిలు (58), ఒర్సు హరికృష్ణలు కొల్తూర్ సమీపంలోని ఐకెపి కంపెనీలో కూలీ పని కోసం తండ్రి, కొడుకు కలిసి సోమవారం ఉదయం వచ్చారు. మధ్యాహ్నం 3గంటల వరకు పని పూర్తి చేసుకుని నగరానికి ఇంటికి ఆక్టీవా బైక్‌పై సాయిలు బయలు దేరారు. అయితే ఐకెపి కంపెనీ నుంచి బయలు దేరిన కొంత సేపటికే ఆ కంపెనీకి సమీపంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం వద్దకు చేరుకోగానే ఆక్టీవా బైక్‌ను ఆటో ఢీకొట్టినట్లు దీంతో సాయిలుకు తీవ్రగాయాలు అయినట్లు వెంటనే చికిత్స నిమిత్తం లోటస్ హాస్పిటల్‌కు అంబులెన్స్‌లో తరలించినట్లు పోలీసులు తెలిపారు. అయితే సాయిలును ఆటో ఢీకొన్నట్లు తీవ్రగాయాలు కావటంతో చికిత్స నిమిత్తం లోటస్ హాస్పిటల్‌కు తరలించినట్లు అక్కడ ఉన్న వారు అతని కుమారుడు హరికృష్ణకు సమాచారం అందించినట్లు తెలిపారు. వెంటనే లోటస్ హాస్పిటల్‌కు వెళ్లి చూడగ తన తండ్రి సాయిలుకు రక్తగాయాలు ఉండటంతో అక్కడి నుంచి గాంధీ హాస్పిటల్‌కు తరలించటం జరిగిందని అతని కుమారుడు హరికృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు. గాంధీ హాస్పిటల్‌లో సాయిలు చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. తన తండ్రి మృతికి కారణమైన అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా, అతివేగంగ నడిపిన ఆటో డ్రైవర్‌పై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు హరికృష్ణ పోలీసులను కోరారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వీర్‌హనుమాన్ విజయయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని శ్రీ వైకుంఠపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే విజయయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. హనుమాన్ జయంతి ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్లన ఆధ్వర్యంలో అర్చకులు కందాండై వరదాచార్యులు స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఏప్రిల్ 6న హనుమాన్ జయంతిని ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో జరుపుకోవాలన్నారు. ఉదయం 10.30 గంటలకు భవాని మందిరం నుంచి విజయయాత్ర ప్రారంభమై పురవీధుల గుండా సంగారెడ్డి చౌరస్తా, బైపాస్ రోడ్డు, వైకుంఠపురం వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు బైక్‌ర్యాలీ నిర్వహిస్తారన్నారు. హిందువులు బైక్‌ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. కార్యక్రమంలో మందుల నాగరాజు, ద్వారకరణి, విజయ్‌కుమార్, అశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలో సరికొత్త విధానాన్ని సృష్టించడమే లక్ష్యం

**శామీర్‌పేట ఏప్రిల్4, ప్రభాతవార్త :** విద్యావ్యవస్థలో సరికొత్త విధానాన్ని సృష్టించడం, విభిన్న అభ్యసన ప్రాంతాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా డ్రీమ్ టైమ్ లెర్నింగ్ హబ్ తన మొదటి మైక్రో - స్కూలింగ్ హబ్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించింది. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం వ్యక్తిగత స్థాయి విద్యా వ్యవస్థను సృష్టించడానికి ఈ హబ్ ఒక అవకాశాన్ని వారికి అందిస్తుంది. జూబ్లీహిల్స్ నడిబొడ్డున ఉన్న ఈ హబ్ తన అందమైన ప్రాంగణాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల పరిపూర్ణ సమ్మేళనంతో అత్యున్నత అభ్యసన అనుభవాన్ని హైపర్ పర్సనలైజ్డ్ పాఠ్యప్రణాళికను అందిస్తుంది. ఇది మార్కెట్లో కొత్తగా వస్తున్న ధోరణి, ఇది వ్యక్తిగతికరించిన సౌకర్యవంతమైన విద్య కావాలన్న డిమాండ్‌కు అనుగుణంగా నడుస్తుంది. విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి చాలా తక్కువ ఉంటుంది. పిల్లలకు వారి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థ ఉండాలని కోరుకునేవారికి మైక్రో స్కూలింగ్ అనుకూలంగా ఉంటుంది. విద్య, శిక్షణ బ్రాండ్లకు ఒక మంచి అవకాశాన్ని అందిస్తుంది. సీఈఓ కవితా జైన్ మాట్లాడుతూ...మా మొదటి హబ్ ప్రారం భంతో విద్యార్థులను ఉత్తేజపరిచేందుకు వ్యక్తిగతీకరించిన అన్ని వయసుల వారితో కూడిన, వేగవంతమైన సరళమైన సాంకేతిక ఆధారిత అభ్యసనకు సంబంధించిన నిజమైన సారాన్ని తీసుకురావాలని మేము భావిస్తున్నామని అన్నారు.

## పన్నులు చెల్లించండి.. రాయితీ అందుకోండి

**జహీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులను ఏప్రిల్ 30వ తేదీలోగా చెల్లించుకుంటే 5 శాతం రాయితీ అందుకునే అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ పురపాలక చట్టం 2019లో సెక్షన్ 100(1) ప్రకారం ముందస్తుగా ఇంటి పన్నులు చెల్లిస్తే రాయితీ అందుకునే అవకాశాన్ని కల్పించారన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సూచించారు.

## బాధితురాలికి ఆర్థిక సహాయం

**రామచంద్రాపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పక్షవాతంతో బాధపడుతున్న మహిళకు ఎన్ఎంఆర్ యువసేన బాధ్యులు మంగళవారం ఆర్థిక సహాయం అందచేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీ రోడ్డు నంబర్ 17లో నివాసం ఉంటున్న బిహెచ్‌ఈఎల్ రిటైర్డ్ ఉద్యోగి గారెల అంజయ్య సతీమణి గారెల భారతమ్మ 11 సంవత్సరాలుగా పక్ష వాతంతో బాధపడుతోంది. నెల నెల మందుల కోసం భారతమ్మ అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఎన్ఎంఆర్ యువసేన రూ. 10వేల ఆర్థిక సహాయం చేసినట్లు యువసేన బాధ్యులు రవి చారి, పాండు, తెల్లారి మధు, కిషోర్, కిరణ్‌కుమార్, మల్లేష్ చారి, ప్రవీణ్ ముదిరాజ్‌లు తెలిపారు.

## వినియోగదారులకు నాణ్యమైన డీల్స్ అందించనుంది

**శామీర్‌పేట ఏప్రిల్4, ప్రభాతవార్త :** ఈ వేసవి కాలంలో మీ ఇంటిలో వెలుగులు నింపండి మరియు ప్రెస్టిజ్ వారి మద్దతుతో అమేజాన్‌పై హోమ్ షాపింగ్ స్ప్రీతో సౌకర్యవంతం చేయండి 6 నుండి 9 ఏప్రిల్ వరకు కస్టమర్స్ కిచెన్ ఉత్పత్తులు యొక్క విస్తృతమైన శ్రేణి సహా మరెన్నో ఈ వేసవి కాలంలో తప్పనిసరిగా ఉండవలసిన వస్తువలపై 70శాతం వరకు ఉత్తేజంభరితమైన డీల్స్ మరియు వివిధ బ్యాంక్‌లపై ఆఫర్స్‌తో కూడాని తగ్గింపును పొందవచ్చని వెల్లడించింది.

## ముక్టాపూర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మండలంలోని ముక్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన యువకుడు కృష్ణ తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ కిషన్ హాజరై విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులను అందచేశారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సార్ సల్లగుండాలి

### -ఆశీర్వదిస్తున్న ఆసరా పింఛన్ వృద్ధులు



రంగాపూర్ గ్రామపంచాయతీలో ఫించన్లు తీసుకోవడానికి వచ్చిన ఫించన్ దారులు

**నందిగామ ఏప్రిల్4,ప్రభాతవార్త :** మా కెసిఆర్ సార్ కడుపు సల్లగుండ మాకు నెల నెల ఫించన్లు ఇచ్చి ఇంటి పెద్ద కొడుకులా ఆదుకుంటుండు అని ఆసరా,వితంతు,పిహెచ్‌సి లబ్ధిదారులు అంటున్నారు.మంగళవారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫించన్లు ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రభాత వార్త సంప్రదించగా పలు విషయాలు వెలుగు చూశాయి.అవ్వా...ఈసారి ఎలక్షన్‌లో నీ ఓటు ఎవరికేస్తావ్ ? అని అంటె ఇంకేవరికి బిడ్డ..గరీబోళ్ల కు,దిక్కువెలుక్కులేన్నోళ్లకు దేవుడని కితాబిచ్చాడు.అప్పుడే పుట్టిన పసిగు డ్డ నుండి సచ్చిపోయే ముసళ్ళోళ్ల వరకు నెల సరిపోను ఇస్తుండు .ఇంత కంటి మాకేం కావాలి మేం కారుకే ఎస్తామని ఖరఖండిగా బదులిచ్చారు. ఎమ్మెల్యే సార్ కారట్లు ఇపించిండు మేం ఫించన్లు తీసుకుంటున్నాం ఏ కొడుకు చూస్త లేడు.ఏ కొడలు చూస్తలేరని మాళ్లీ కెసిఆర్‌కు కారుకు ఓటె స్తాం గెలిపించు కుంటుమని ఖరాఖండిగా జెబుతూ ముఖ్యమంత్రిని ఆశీర్వదిస్తున్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు మల్లాపూర్ వాసి నర్సింలు గౌడ్

**కొత్తూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కవి రచయిత అయిన శ్రీ అక్కిన నర్సింలుగౌడ్‌కు ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో పాల్గొని తన కళా ప్రదర్శనను చేయవల్సిందిగా ఆహ్వానం అందింది. అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేధిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 9, 10వ తేదీల్లో తిరుపతి జిల్లా మహతి ఆడిటోరియంలో 48గంటల పాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని తన కవితాగానం, రచనలతో కూడిన కళాప్రదర్శన చేయవాల్సిందిగా సంబంధిత సంస్థకు చెందిన నిర్వాహకుల నుండి అధికార ఆహ్వాన పత్రాన్ని పంపించారు. దీంతో మండలానికి చెందిన ప్రజలు, కళాకారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఈ మహాసభలకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని, తమ మిత్రుడు అక్కిన నర్సింలుగౌడ్ ఈసాహితీ సభలలో పాల్గొని తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి మన ప్రాంత కళా విశిష్టతలను ప్రపంచానికి చాటి చెప్పాలని ఆకాంక్షించారు.

## బీఆర్ఎస్ సమ్మేళనానికి స్థల పరిశీలన

### -జడ్పీవైస్ చైర్మన్‌తో కలిసి సర్పంచ్ చర్చలు



బీఆర్ఎస్ సమ్మేళనానికి స్థల పరిశీలన చేస్తున్న జడ్పీవైస్ చైర్మన్ ,సర్పంచ్,తదితరులు

**నందిగామ ఏప్రిల్4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామ విక్టరీ ప్లే గ్రౌండ్‌లో ఈనెల 9న ఆదివారం నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని జడ్పీవైస్ చైర్మన్‌న ఈట గణేష్ పిలుపునిచ్చారు.మంగళవారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డితో కలిసి ఆయన స్థల పరిశీలన చేశారు.మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చే కార్యకర్తలకు ,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని కార్యకర్తలకు సూచించారు.వెసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని నిర్వహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు శివ్వగల్ల జంగయ్య,తుప్పుడు నర్సింహ్మ,మహ్మద్ రియాజ్, చందు,జనార్ధన్ రెడ్డి,కోర్న నర్సింహ్మ,తదితరులున్నారు.

## తలకొండపల్లి మండలంలో పోషణ పక్షం



**తలకొండపల్లి ఏప్రిల్4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జడ్పీటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....చిరుధాన్యాల అనగా జొన్నలు,సజ్జలు,రాగులు సామీలు కొర్రలు,అండ్రుకొర్రలు ఊదలు ,ఆవికలు, మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయని చిరుధాన్యాలతో పోషక విలువులు లభిస్తాయని వివరించారు.గర్భణీలు,చిన్నారులకు చిరుధాన్యాలతో కూడిన పోషకాహారం అందించాలని సూచించారు.అదే విధంగా బేటి బాచావో - బేటి పడావో కార్యక్రమం గురించి మాట్లాడుతూ...బాల్యవివాహాలను అరికట్టాలని బాలికలపై వివక్షతను చూపించరాదని జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,,ఎఓ సైదమ్మ,హెల్త్ సూపర్‌వైజర్స్ ,సిడిపిఓ సక్కుబాయి ,సూపర్‌వైజర్స్ ఎంపిఉవో, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అంగన్‌వాడీ టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకోవాలి



విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న జడ్పిటిసి వెంకటేష్

**తలకొండపల్లి ఏప్రిల్4,ప్రభాతవార్త :** విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖారాల ఎదగాలని జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా స్పోర్ట్స్ దుస్తులను 410 మంది విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జోగు రమేష్ ,పడకల్ ఎంపిటిసి మూడవ నాయక్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇమ్రాన్,మాజీ సర్పంచ్ గుర్రంపల్లి రాములు, సర్పంచ్ జ్యోతి ,సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్,హేమ్లానాయక్, యువ నాయకులు చెవిటి విజయకుమార్,జగ్గారెడ్డి,దాసు గణేష్,చెన్నయ్య,కిరన్ ,రాజు,నరేష్,నాయకులు ప్రజాప్రతినిధులు,మహిళా మణులు, మహిళా సంఘాల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్‌ను బోల్తా కొట్టించిన ఘనుడిపై కేసు నమోదు

**-ఎకర 17 గుంటల భూమి ఉండగా ...**
**-మూడు ఎకరాలు అని నమ్మించి ప్రభుత్వ భూమిని చూపిస్తున్న వైనం**



**శంషాబాద్ ఏప్రిల్4,ప్రభాతవార్త :** దగ్గరి బంధువు అని నమ్మిన ఓ ప్రొఫెసర్‌ను అతని మేన బావమ్మర్ది మల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మోసం చేసిన సంఘటన శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామంలో జరిగింది.బాధితుడు ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి ఫిర్యాదు మేరకు ప్రభాకర్ రెడ్డితో పాటు అతని కుమారుడు లోహిత్ రెడ్డి ,పెద్ద గోల్కొండ ఎంపిటిసి గడ్డమీది యాదగిరితో పాటు మరో నలుగురిపై శంషాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.బాధితుడు గోపాల్ రెడ్డి మంగళవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ద గోల్కొండ గ్రామంలో తాను భూమి కొనాలనుకుంటున్న విషయం తన మేన బామ్మర్ది మల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డికి తెలపడంతో తన కుమారుడు లోహిత్ రెడ్డికి తెలిసిన వారి వద్ద మూడు ఎకరాల భూమి ఉన్నదని క్లీయర్ టైటిల్ ఎలాంటి సమస్యలు లేని భూమి ఇప్పిస్తాను అని తెలిపినట్లు వివరించారు.తన సమీప బంధువు కావడంతో అతన్ని పూర్తిగా నమ్మి మూడు ఎకరాల భూమిని గడ్డమీది నరసింహ అతని కుమారుల వద్ద ఖరీదు చేసినట్లు తెలిపారు.ఆ భూమి రిజిస్ట్రేషన్ చేయించినప్పటికి ధరణి పోర్టల్‌లో ఇబ్బందులు ఉన్నందున పాస్‌బుక్కులు ఇవ్వడం లేదని మూడు సంవత్సరాలు కాలయాపన చేశారని తెలిపారు.ఆ తర్వాత తాము రిజిస్ట్రేషన్ కార్యాలయంలో విచారణ జరుపగా ఈ భూమిలో గతంలోనే రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.తమకు భూమి రిజిస్ట్రేషన్ చేసిన వారి పేరా కేవలం ఒక్క ఎకరా 17 గుంటల భూమి మాత్రమే ఉన్నదని ఆ భూమి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని తమ భూమిగా పేర్కొంటున్నారని తెలిపారు.వీరికి ఉన్న భూమిలో కొంత భాగాన్ని గతంలో విక్రయించగా కేవలం ఒక్క ఎకరా 17 గుంటల భూమి మాత్రమే వీరి వద్ద ఉన్నదని మరో ఒక్క ఎకరా 23 గుంటల ప్రభుత్వ భూమిని తమకు అందగట్టాలని చూస్తుండడంతో తాము మోసపోయిన విషయాన్ని తెలుసుకొని ప్రభాకర్ రెడ్డిని నిలదీయగా ఇందులో ఎలాంటి మోసం లేదని పదే పదే అబద్దాలు చెబుతూ నమ్మించాడని గోపాల్ రెడ్డి వివరించారు.గత కొన్ని రోజులుగా తాము ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం చెప్పకపోగా మీ అంతు చూస్తానని బెదిరింపులకు దిగడంతో పాటు ఎంపిటిసి యాదగిరి ద్వారా ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయిస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయమై శంషాబాద్ రూరల్ పోలీసులను సంప్రదించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని అన్నారు.తమకు రావలసిన మూడు ఎకరాల భూమిని అదే చోట అప్పగించాలని గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని తమ భూమిగా పేర్కొంటూ మాకు అప్పగిస్తే మేము తీసుకోబోమని అదే గ్రామంలో పట్టా భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.తమను మోసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే, కౌన్సిలర్, తదితరులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో మంగళవారం వార్డు కౌన్సిలర్ సరితాయాదగిరియాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ రూ. 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల వల్ల అన్ని పట్టణాలు, పల్లెలు అభివృద్ధి వైపు దూసుకుపోతున్నాయని, దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో షాద్‌నగర్ మున్సిపల్‌ను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. అంతకుముందు స్థానిక కౌన్సిలర్ సరితాయాదగిరియాదవ్ ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కాలనీల్లో మిగిలి ఉన్న అంతర్గత రహదారులకు సీసీ రోడ్లు మంజూరు చేయాలని స్థానిక కాలనీవాసులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమీషనర్ వెంకన్న,, ఏఈ నర్సింలు, మిషన్ భగీరథ ఇంఛార్జ్ మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు యాదగిరియాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్, అలీ, నర్సింలు యాదవ్, బాలరాజ్, దాసరి నర్సింహులు, శివరాజ్‌సింగ్, సాకలి మహేందర్ పాల్గొన్నారు.

## పన్నులను నేరుగా చెల్లించండి

**కొత్తూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక పరిధిలోని తిమ్మాపూర్‌లో వ్యాపారం నిర్వహించుకుంటున్న వ్యక్తికి మున్సిపల్ సిబ్బంది అంటూ ఫోన్ చేసి ట్యాక్స్ చెల్లించాలని డబ్బులు వేయించుకుని మోసం చేసిన సంఘటన వెలుగు చూసింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.... తిమ్మాపూర్ చౌరస్తాలో హనుమాన్ రామ్ అనే వ్యాపారి రామ్‌దేవ్ హార్డ్‌వేర్ పేరుతో దుకాణాన్ని నడుపుతున్నాడు. సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి తాను పురపాలక సిబ్బందిని మాట్లాడుతున్నానని అంటూ ఫోన్ చేసి మీ దుకాణానికి సంబంధించిన వ్యాపార నిర్వహణ అనుమతికి సంబంధించిన పన్నును వెంటనే చెలిల ంచాలని చెప్పగా అతని మాటలు నమ్మి అతని ఫోన్ పేకు రూ.6860లను యూపీఐ ద్వారా చెల్లించాడు. టాక్స్ రసీదు కావాలని వ్యాపారి తిరిగి ఫోన్ చేయడంతో మరో రూ.3800 పంపితే బిల్లు పంపిస్తానని చెప్పడంతో అతనికి అనుమానం వచ్చింది. ఎందుకని వ్యాపారి ప్రశ్నించడంతో అతడు తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. దీంతో అనుమానం వచ్చిన వ్యాపారి మున్సిపల్ కమిషనర్‌కు, కొత్తూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈవిషయమై మున్సిపల్ కమిషనర్ వీరేందర్ మాట్లాడుతూ.... మున్సిపల్ సిబ్బంది ఫోన్లు చేసి వ్యక్తిగత నెంబర్లకు బిల్లులు చెల్లిచమని అడగరన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని, మున్సిపల్ సిబ్బంది నేరుగా తమరి ఇళ్లకు, దుకాణాలకు వచ్చిన పన్నులు తీసుకుని రషీదులు ఇస్తారని, లేదా ప్రజలే మున్సిపల్ కార్యాలయానికి వచ్చి బిల్లులు చెల్లించి రషీదులు తీసుకోవాలని సూచించారు. ఏడాదికి సంబంధించి మాత్రమే ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ ఉంటుందని, ఐదు సంవత్సరాలకు కలిపి ఒకేసారి రెన్యువల్ చేయరని కమిషనర్ వివరించారు.

## పౌష్టికాహారం తప్పని సరి



సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి

**జిల్లేడు చౌదరిగూడ, ఏప్రిల్ 4(ప్రభాతవార్త):** అంగన్‌వాడి కేంద్రాల నుంచి అందజేస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి అన్నారు. మంగళవారం జిల్లేడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో పోషక పక్షోత్సవాల్లో భాగంగ ఐసిడిఎస్, ఐకెపి మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగమణి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల ద్వార గ్రామాల్లోని బాలింతలు, గర్భవతులు, కిశోర బాలికలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరు తప్పని సరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్‌బాబు, ఎపిఎం రామస్వామి, సర్పంచ్ భూపాలచారి, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ వాటర్ మెన్‌కు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఏప్రిల్4,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని ఆల్రకుంట తండాకు చెందిన నేనావత్ గణపతి నాయక్‌కు మంగళవారం సాయంత్రం టాటా ఏసి ఢీకొని గాయాలకు గురయ్యాడు.మిషన్ భగీరథలో వాటర్‌మెన్‌గా పనిచేస్తున్న గణపతి నాయక్ మంగళవారం తలకొండపల్లి మండల కార్యాలయానికి సమావేశానికి వచ్చి తిరిగి తమ ఇంటికి వెళ్తున్న సమయంలో తలకొండపల్లి దొంగరోడ్డు సమీపంలో ఎదురుగా వస్తున్న టాటా ఏసీ ఢీకొని గాయాల పాలయ్యాడు.మిషన్ భగీరథ వాటర్ మెన్‌గా ఆల్రకుంట తండా కోరింతకుంట తండా గట్టుఇప్పలపల్లి గ్రామాల్లో పనిచేసేవాడు విషయం తెలుసుకున్న తలకొండపల్లి మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్ గాయాలకు గురైన గణపతి నాయక్‌ను పరామర్శించి ప్రాథమిక చికిత్స కోసం 3వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

## బిజెపి సన్నాహక సమావేశం...




కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి

**షాద్‌నగర్, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త) :** బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకుల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ... ఈనెల 6వ తేదిన బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి బూత్‌లో బీజేపీ జెండా ఎగరవేయాలని అన్నారు. అదేవిధంగా 8వ తేదిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వస్తుండటంతో ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. అంతకుముందు బీజేపీ షాద్‌నగర్ అసెంబ్లీ కన్వీనర్‌గా ఎన్నికై మొట్టమొదటి సారిగా పార్టీ కార్యాలయానికి వచ్చిన టంగుటూరి విజయ్‌కుమార్‌ను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకుడు అందెబాబయ్య, యువ నాయకుడు మిథున్‌రెడ్డి,సీనియర్ నాయకుడు చెంది మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, మోహన్‌సింగ్,ఆయా మండలాల అధ్యక్షులు, శక్తికేంద్ర ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.

## హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడిని కలిసిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు

**యాచారం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన న్యాయవాది పల్లె నాగేశ్వరరావును మంగళవారం యాచారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు గుండాలు మంగళవారం హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాల, శాలువాతో పల్లె నాగేశ్వరరావును సత్కరించి అభినందనలు తెలిపారు.



హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావును సన్మానిస్తున్న డాక్టర్ చిక్కుడు గుండాలు

## లోఓల్టేజీతో విద్యుత్ పరికరాలు దగ్ధం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** విద్యుత్ లోఓల్టేజీతో గృహోపకరణాలు దగ్ధం అయ్యాయని పలువురు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ బి-1 కాలనీలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పీజులు కాలిపోయి ఇళ్లలోకి హై, లోఓల్టేజీ సరఫరా అయ్యిందని తెలిపారు. వేసవికాలంలో విద్యుత్ వినియోగం పెరిగిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక భారం పడుతుందనని పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బందికి పలుసార్లు తెలియజేసినా కరెంట్ సమస్యలు తీరడం లేదని వాపోయారు. బి-1 కాలనీలోని ఇళ్లలో కంప్యూటర్లు, ఇతర గృహోపకరణాలు కాలిపోయి ఆర్థికంగా నష్టం జరిగిందని బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ లోఓల్టేజీ సమస్య, ట్రాన్ షార్మర్లలలో నెలకొన్న పరిష్కరిం చేందుకు ఎస్‌పిడిసిఎల్ అధికారులు తగిన చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.



ఎన్ఎఫ్‌సీనగర్‌లో కాలిపోయిన విద్యుత్ పీజులు, ఇంట్లో కంప్యూటర్

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కడ్తాల్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** మండలంలోని ఎంబిఎ గార్డెన్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తహసిల్దార్ మురళి కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జడ్పీటిసి దశరథ్ నాయక్, ఎంపిపి కమ్లి మోత్యానాయక్ కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో, ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నాయని అన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, సులోచన సాయిలు, కృష్ణయ్య యాదవ్, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, లచ్చిరామ్‌నాయక్, బొప్పిడి గోపాల్, నాయకులు చంద్ర మౌళి, అనిల్ యాదవ్, జంగయ్యగౌడ్,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 04,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో బుదవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పర్యటిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరన్నపేట, చేగిరెడ్డి ఘనాపూర్, చౌదరిగూడ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాన చేయనున్నట్లు తెలిపారు.ఉదయం 11గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## శ్వాసపైన ద్యాస ఉంచాలి



ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న అంజనేయరెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 4,(ప్రభాతవార్త):** శ్వాసపై ద్యాస ఉంచడం వల్లన అనేక లాభాలు ఉన్నాయని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటి ధ్యాన ప్రచార కార్యదర్శులు అంజనేయరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి, జిల్లెడు, ఎల్కగూడ గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి రోజు ధ్యానం చేయడం వల్లన ఎలాంటి రోగాలు దరిచేరవని తెలిపారు. శరీరంలో ఉన్న ఎలాంటి రోగాలైన పూర్తి స్థాయిలో తగ్గిపోతాయని, మున్ముందు ఎలాంటి రోగాలు రావని, మనుషులు ఉత్సహాంగ ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, వెంకటలక్ష్మీ, శైలజ, సురేష్‌రెడ్డి, గోపాల్, అంజయ్య, శ్రీనివాస్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తితో ఎదగాలి : ఎంపిడిఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ మహేష్‌బాబు

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 04(ప్రభాతవార్త):** మహిళలు స్వశక్తితో ఎదగడంలో ముందుంటారని ఎంపిడిఓ మహేష్‌బాబు అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామంలో స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగ మహిళలకు కుట్టు మిషన్, ఎంబ్రాయిడరి, బ్యూటిసియన్ కోర్సులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ మాట్లాడుతూ మహిళలు ప్రతి పనిలో ఎంతో ఓర్పుగా ఉంటారని అన్నారు. మహిళలకు ఓపిక ఎక్కువగా ఉండడం వల్లన వారు చేసే పనిలో విజయం సాధిస్తారని పెర్కోన్నారు. స్వయం శక్తితో ఎంతో మంది మహిళలు ఆర్థికంగ ఎదిగారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి, సర్పంచ్ లక్ష్మిసుధానర్సింహులు, ఎపిఎం రామస్వామి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మండలంలో వివాహిత అదృశ్యం

**మొయినాబాద్, ఏప్రీల్ 4, ప్రభాతవార్త :** మండలంలో ఓ మహిళా అదృశ్యమైన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం శ్రీకాంత్, (35) వృత్తి జిహెచ్ఎంసీ వర్కర్ కులం గంగపుత్ర, ఇచ్చిన పిర్యాదుమేరకు మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన, శ్రీకాంత్ భార్య, మల్లీశ్వరి, (27) భర్త శ్రీకాంత్, వృత్తి గృహిణి, నివాసం మొయినాబాద్ మండల కేంద్రంలో వారి సోంత ఇంట్లో నివాసం ఉంటు, ప్రతి ఆదివారం కాలీమందిర్ దగ్గర చేపలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు, ఆదివారం ఉదయం 4:30 గంటలకు అతను చేపల కోసం వెళ్ళిడు, అతని భార్య, ఎప్పటిలాగే ఇంట్లో పనులు చేసుకోని చేపలు అమ్మడానికి కాళీ మందిర్ వచ్చేది, అదే రోజు ఆదివారం నాడు ఎంత సేపటికి రాకపో యేసరికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చినది, చుట్టు ప్రక్కల మరియు బంధువుల దగ్గర వెతికినా ఎటువంటి ఆచూకి లభించలేదు, శ్రీకాంత్ మొయినాబాద్ పోలీసులను ఆశ్రహించారు, అతని భార్య మల్లీశ్వరి గుర్తులు, ఎత్తు 4.5 అంగులాలు, చామనచాయ రంగు, తెలుగు, హింది భాషల్లో మాట్లాడుతుంది, ఇంటి నుండి వెళ్లిపోయేటప్పుడు పసుపు, గోధమ రంగు చీర ధరించి ఉన్నదని తెలిపారు, ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**PUBLIC NOTICE**

General public hereby informed that my client Yatelli Venkatesh S/o. Yatelli Balraj, Age: 31 Years, Occ: Business had entered into agreement of sale on 26/03/2023 with Thummala Satish Reddy S/o. T.Srinivas Reddy, Aged about: 24 Years, Occ: Student, R/o.H.no:1-26/1, Lingarajpalle, M Athmakuru Mandalam, Yadaru Bhongir district, Hyderabad-500056, in respect of All that the plot no.53 part (East Side) in survey no.151 (part) admeasuring 120 sq.yards or 100.30 sq.mtrs, (out of 366 sq yards), situated at "J.D.ENCLAVE" Nagaram Village and municipality, Kesara Mandal, Medchal-Malkajgiri District, under S.R.O.Kesara and bounded by North: 30'WIDE ROAD, South: Plot no.53part, East: Neighbours Land, West: Plot no.53 part. Any person or persons having any right title or interest by way of inheritance or claims/objection or interest over the said property shall send their claims in writing to the undersigned with relevant documents within 7 (seven) days from the date of publication of this notice, failing which claims if any shall be deemed to have been waived and my client will proceed to get the property registered on his name.

Sd/- **E.SYAMKUMAR GOUD,**
Advocate.
O/O.13-1-57/13/159,
Avanthinagar Thota, Motinagar,
Hyderabad-500114.
Email Id:syamadvocate20@gmail.com
**Cell no:7675991881.**

